# NATIONAL SERVICE SCHEME

# K.B.N. COLLEGE (A): VIJAYAWADA

## BLOOD DONATION CAMP

### "BLOOD DONATION IS LIFE-GIVING"

A blood donation camp was organized by the NSS Units of Kakaraparthi Bhavanarayana College on 21st October 2021 to mark the Police Martyrs' Remembrance Day. Inaugurating the blood donation camp on the occasion, CI Sri Mohan Reddy said that the police would organize a Martyrs' Remembrance Day every year to commemorate the policemen who died in the line of duty. He said he was happy to have students come forward to donate blood on this occasion. Blood donation is a great tool to save lives. Everyone wants to encourage blood donation. KBN College students are appreciated for their excellent participation not only in the field of education but also in the field of social service. KBN College is one of the leading colleges in the city.

Mr. BVS Kumar, State Coordinator, Red Cross Society, said that the blood supply was completely reduced due to the lack of blood donation. He said many lives were being lost today due to untimely blood transfusions. Everyone should come forward to donate blood.

The program was presided over by the College Principal Dr. V.Narayana Rao. College Secretary & Correspondent Sri T. Srinivasu, Vice Principal Sri T. Vijayababu and others participated. NSS Programme Officers Sri. V Seshagiri Rao, Sri J. Panduranga Rao, Sri D. Pawan Kumar organized the programme.




ఆస్తులను అమ్మేందుకు ప్రభుత్వం సిద్ధమైం పాల్గొన్నారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం



మాట్లాడుతున్న కొత్తపేట సీఐ మోహన్‌రెడ్డి

**వన్‌టౌన్ (విజయవాడ పశ్చిమ):** రక్తదానం ప్రాణదానంతో సమానమని కొత్తపేట సీఐ మోహన్‌రెడ్డి తెలిపారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని కేబీఎన్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మోహన్‌రెడ్డి మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణలో చనిపోయిన పోలీసులను స్మరించుకుంటూ ఏటా అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించుకుంటామని చెప్పారు. ఆ క్రమంలో విద్యార్థులు రక్తదానం చేయటానికి ముందుకు రావటం ఆనందంగా ఉందన్నారు. రెడ్‌క్రాస్ సొసైటీ స్టేట్ కోఆర్డినేటర్ బీవీఎస్ కుమార్ మాట్లాడుతూ కరోనా నేపథ్యంలో రక్తదానం చేసే పరిస్థితులు లేకపోవటంతో నిల్వలు పూర్తిగా తగ్గిపోయాయని చెప్పారు. రక్తం సకాలంలో అందకపోవటంతో నేటికీ చాలామంది ప్రాణాలను కోల్పోతున్నారని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ రక్తదానం చేయటానికి ముందుకు రావాలని కోరారు. ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణ రావు అధ్యక్షత వహించారు. కళాశాల కార్యదర్శి తూనుకుంట్ల శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ టి.విజయబాబు తదితరులు పాల్గొన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రొగ్రామ్ ఆఫీసర్లు వీఎస్సార్, జె.పాండురంగారావు, పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సాక్షి అమరావతి
Fri, 22 October 2021
https://epaper.sakshi.com/c/66932601

# విద్యార్థుల సేవ అభినందనీయం

## రక్తదానం శిబిరంలో సీఐ మోహన్‌రెడ్డి



మాట్లాడుతున్న సీఐ మోహన్‌రెడ్డి

**వన్‌టౌన్, అక్టోబర్ 21 (ప్రభన్యూస్) :** విద్యార్థులు విద్యతో పాటుగా సేవాతత్పరతను కూడా పెంపొందించుకోవాలని కొత్తపేట పోలీసుస్టేషన్ సీఐ మోహన్‌రెడ్డి అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని రక్తదాన శిబిరాన్ని ఆ కళాశాల ప్రాంగణంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన సీఐ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణలో చనిపోయిన పోలీసులను స్మరించుకుంటూ ఏటా సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించుకుంటామన్నారు. ఆ క్రమంలో విద్యార్థులు రక్తదానం చేయటానికి ముందుకు రావటం అభినందనీయమన్నారు. కేబీఎన్ కళాశాల విద్యార్థులు సామాజికసేవా రంగంలోనూ భాగస్వాములవ్వడం అభినందనీయమన్నారు. రెడ్‌క్రాస్ సొసైటీ ఏపీ మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానమన్నారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ నారాయణరావు అధ్యక్షత వహించారు. కార్యదర్శి తూనుకుంట్ల శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ టీ విజయబాబు, రెడ్‌క్రాస్ సొసైటీ స్టేట్ కోఆర్డినేటర్ (బ్లడ్‌బ్యాంక్ అండ్ ప్రాజెక్ట్స్) బీవీఎస్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రొగ్రామ్ ఆఫీసర్లు వీఎస్సార్, జే పాండురంగారావు, పవన్‌కుమార్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

విజయవాడ ఆంధ్రప్రభ
Fri, 22 October 2021
https://epaper.prabhanews.com/c/63888775